ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
ఆదివారం । 7 । ఏప్రిల్ । 2024
పేజీలు: 5

## మోతె మండలానికి చేరుకున్న సాగర్ జలాలు

2




# రైతులకు మద్దతు ధర చెల్లించే వరకు పోరాటం ఆగదు

### మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి,ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి): రైతుల పండించిన వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 బోనస్ ను చెల్లిస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో,చెప్పి అధికారం లోకి వచ్చి,రైతులను మోసం చేస్తున్న,కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి,ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు పండించిన,వరి పంటకు తక్షణమే,మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ను కలిపి చెల్లించాలని లేనియెడల రైతులకు,మద్దతుగా ఇలాంటి నిరసన కార్యక్రమాలతో పాటు మునుముందు రైతుల కోసం ఎంత దూరమైనా పోరాడ డానికి ప్రతిపక్ష పార్టీగా నేను ముందు ఉంటానని తెలియజే యడం జరిగింది.అదేవిధంగా ఎండిపోయిన ప్రతి ఎకరాకు 25 వేల రూపాయలను కూడా ప్రభుత్వ యంత్రాంగంతో పరిశీలించి,నష్టపరిహారాన్ని రైతులకు వెంటనే అందచే యాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,కంచర్ల రామకృష్ణారెడ్డి రాష్ట్ర



నాయకులు,చింతల వెంకటేశ్వర్ రెడ్డి జడల అమరేందర్ గౌడ్ కొలుపుల అమరేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్,ఆంజనేయులు చింతల కిష్ట య్య వివిధ మండలాల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,జనగాం పాండు,తుమ్మల వెంకటరెడ్డి, పార్టీ సుధాకర్ రెడ్డి,రాచమల్ల శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్,జైపాల్ రెడ్డి,రాచమల్ల రమేష్,ఇట్టబోయిన గోపాల్ భూపాల్ రెడ్డి,ఆకుల ప్రభాకర్, తాడూరు, బిక్షపతి, వెల్దుర్తి రఘునందన్, బర్రె రమేష్ ఎన్నబోయిన, జాంగిర్,సురేష్ యాదవ్, అంజాద్,బబ్లు,రహీం ఇస్మాయిల్, సుభాష్, నాగు, శివ,నితీష్,సూరజ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన మోత్కూపల్లి బాలకృష్ణ

రాజాపేట, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలం నమీల గ్రామానికి చెందిన టిఆర్ఎస్వి ఆలేరు నియోజక వర్గ సెక్రటరీ జనరల్ మోత్కుపల్లి బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతోశాలువాతో సత్కరించారు. కేసీఆర్ ను కలువడం తనకేంతో సంతోషంగా, గర్వంగా ఉందన్నారు.



2

## కాంట్రాక్టర్ చేసిన పాపం ప్రజలకు శాపం

### నాసిరకం నిర్మాణంతో శిథిలావస్థకు రావిపహాడ్ వంతెన ప్రమాదకరంగా మారిన మరమ్మతులకు నోచుకోని వైనం

## మిర్యాలగూడ సెగ్మెంట్లో 11 పోలింగ్ కేంద్రాల మార్పు

### ఆర్డీవో జి.శ్రీనివాస రావు

మిర్యాలగూడ,ఏప్రిల్ 6,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో 11 పోలింగ్ కేంద్రాలను మార్పు చేసినట్టు మిర్యాలగూడ ఆర్డీఓ, ఏ ఆర్ ఒ జి. శ్రీనివాస్ రావు తెలిపారు. శనివారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయం లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ వేములపల్లి మండలం శెట్టిపాలెం జడ్పిహెచ్ ఎస్ పోలింగ్

..మిగతా 2లో





# మిర్యాలగూడ సెగ్మెంట్లో 11 పోలింగ్ కేంద్రాల మార్పు

మొదటి పేజీ తరువాయి...

కేంద్రాన్ని ఇటిక్యాల ప్రాధమిక పాఠశాలకు, వేములపల్లి మండల కేంద్రం లోని జడ్పిహెచ్ఎస్ నుండి ఏమ్మార్సి భవనంకు, మిర్యాలగూడ పట్టణంలోని ఆర్ఎస్ కిడ్స్ స్కూల్ నుండి లోటస్ స్కూల్ కు, ఆర్ఎస్ కిడ్స్ రూం 2నుండి లోటస్ స్కూల్ కు, ఇందిరమ్మ కాలనీ కమ్యూనిటీ హాల్ నుండి లిటిల్ రాకెట్ స్కూల్ కు,మిర్యాలగూడ మండలం కాల్వపల్లి ప్రాధమి కొన్నత పాఠశాల నుండి కాల్వపల్లి తండా ప్రాధమిక పాఠశాలకు, దామరచర్ల జడ్పిహెచ్ఎస్ నుండి గ్రామపంచాయతీ భవనానికి, దామర చర్ల గిరిజన గురుకుల బాలికల జూనియర్ కళాశాలకు, మిర్యాలగూడ మండల దొండవారిగూడెం ప్రాధమికొన్నత పాఠశాల నుండి జేత్యతండా గ్రామ పంచాయతీ భవనానికి, తడకమళ్ల ప్రాధమిక పాఠశాల నుండి జడ్పిహెచ్ఎస్ రూం నెంబర్ 5కు, దామరచర్ల జడ్పిహెచ్ఎస్ నుండి మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలకు పోలింగ్ కేంద్రానికి మార్చాలని ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు చేసినట్టు త్వరలో ఆమోదం లభిస్తుందని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ ఎన్. హరిబాబు ఉన్నారు .

# మోతె మండలానికి చేరుకున్న సాగర్ జలాలు

మోతె ఏప్రిల్ 6( ప్రజా జ్యోతి): మండల పరిధిలోని పలు గ్రామాలకు త్రాగునీటి సమస్యను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టే ప్రజల దాహార్తిని తీర్చేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని నేటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పాలేరు జలాశయంలోకి నీటిని వదలడంతో మండల పరిధిలోని తుమ్మగూడెం, నేరడ వాయి, ఉర్లుగొండ, అన్నారిగూడెం, నరసింహపురం, రవి కుంట తండా, రంగాపురం తండా, గొల్లగూడెం, బోడబండ్ల గూడెం, గ్రామాల శివారు మొదలుకొని మండలంలోని పలు గ్రామాల ప్రజల దహార్తిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖమ్మం జిల్లాలో మంచినీటి సమస్య తీర్చేందుకు ఎడమ కాలువ నుండి 26 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు .



# కాంట్రాక్టర్ చేసిన పాపం ప్రజలకు శాపం

**నాసిరకం నిర్మాణంతో శిథిలావస్థకు రావిపహాడ్ వంతెన...**

**ప్రమాదకరంగా మారిన మరమ్మతులకు నోచుకోని వైనం....**



మోతె ఏప్రిల్ 6( ప్రజా జ్యోతి): ఎనిమిది సంవత్సరాల క్రితం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నిర్మించిన కల్వర్టు నాసిరకంగా నిర్మించడం వలన ఇలాంటి పరిస్థితి చోటు చేసుకున్న సంఘటన సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని రాగి పహాడ్ గ్రామానికి పోయే ప్రధాన రహదారిపై చేపట్టిన వంతెన నిర్మాణంలో కాంట్రాక్టర్ ఇస్తారు రాజ్యాంగ వ్యవహరిస్తూ నాసిరకంగా నిర్మించడంతో నేడు శిథిలావస్థకు చేరుకుందని గ్రామస్తులు వాపోతున్నారు. రావిపహాడ్ చెరువు నిండినప్పుడు రోడ్డు మీదకు వచ్చే వరద నీటిని అరికట్టడం కోసం ఆనాటి ప్రభుత్వ ఈవంతమైన నిర్మాణం చేపట్టింది గాని కాంట్రాక్టర్ నాసిరకం పనులు చేయడంతో నీళ్లు తాకిడికి వంతెన కింద గునాలు పగిలి వంతెన సూచిక కడ్డీలు ఇరిగి పోయి ముఖ్యంగా ద్విచక్ర వాహనా చోదకులకు ఈ వంతెన పై ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని గ్రామస్తులు అంటున్నారు. సిరికొండ రావిపహాడ్ మధ్యలో ఉన్న ఈ వంతెన గుండా పలు గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి నిత్యం ప్రయాణిస్తుంటారని రాత్రి వేళలో ఎలాంటి సూచిక బోర్డు లేక నిత్యం ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం కనీసం మరమ్మతులు చేపట్టే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా తయారైన ఈ వంతెన మరమ్మతులు వెంటనే చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తుక్కుగూడ జన జాతర సభకు బయలుదేరుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకున బయలుదేరుతున్నా కాంగ్రెస్ కార్యకర్తలు**



పెద్దవూర ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి హైదరాబాద్ కు తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిపెస్టో విడుదల జన జాతర సభకు బయలుదేరుతు బస్సును ప్రారంభించిన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,పెద్దవురా మండలం నాయనవని కుంట తండా, తెప్పలమడుగు గ్రామం, లింగంపల్లి, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు జై కాంగ్రెస్ జై జానారెడ్డి, జై రేవంత్ రెడ్డి, అనే నినాదంతో ప్రతి రెండు గ్రామాలకు ఒక బస్సును ఏర్పాటు చేశారు, నాయన వాణికుంట తండా నుండి, పాండు నాయక్ ఆధ్వర్యం లో తుక్కుగూడకు బయలుదేరారు అదేవిధంగా, తెప్ప లమడుగు గ్రామ శాఖ అధ్యక్షుని ఆధ్వర్యంలో బయలు దేరారు ,ఇ, నాగయ్య, మాజీ సర్పంచ్ చామల సువర్ణ- విజయభాస్కర్ రెడ్డి, ఇ, మల్లయ్య,టీ, రాంబాబు, టీ, మల్లయ్య, పి, రాము,తదితరులు బయలుదేరారు.

# క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ



నార్కట్ పల్లి ఏప్రిల్ 6( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు శివారులోని నకిరేకల్ ఎస్సీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న తరుణ్ జాతీయ స్థాయి చాంపియన్ షిప్ 42వ షూటింగ్ బాల్ క్రీడల్లో రాష్ట్ర ద్వితీయ స్థానంలో విజయం సాధించినందుకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. అలానే అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వివిధ క్రీడల్లో 67వ ఎంజిఎఫ్ లో 15 మంది, 14 మంది రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన సందర్భంగా వారిని కూడా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ మధుకర్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ పి. ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఎం.మహేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 06(ప్రజా జ్యోతి) : తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం ఆవరణలో మండల పార్టీ అధ్యక్షులు బానోత్ శత్రు నాయక్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ పడాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఫిన్ బైటాక్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజవర్గంలో డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ని గెలిపించాలని, ప్రతి బూతులో 50% ఓట్లు రావాలని, ప్రతి ఓటర్ ను కలిసి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. నూతన మండల కమిటీ కార్యవర్గం సమన్వయంతో పనిచేసి పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను కలిసికట్టుగా చేయాలని అసెంబ్లీ కన్వీనర్ చెరిగే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు జక్కుల



వెంకటేష్ యాదవ్,ఏడుముల ఆంజనేయులు, కనకయ్య,అధికార ప్రతినిదులు కందుకూరి వేణు, ఉపాధ్యక్షులు భీమరి కుమార్,బినారం గజం అనిల్, నీలం మధు, తదితరులు పాల్గొన్నారు

# జన జాతర బహిరంగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 06 ప్రజాజ్యోతి: దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ ఆధ్వర్యంలో శనివారం తుక్కుగూడలో తలపెట్టిన జన జాతర బహిరంగ సభకు కొండమల్లేపల్లి మండలం చెన్నారం ఎంపిటిసి పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు రామావత్ జగన్ నాయక్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం ఏర్పాటు




ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత భీమ్ సింగ్, రతన్ లాల్, కృష్ణ ,మోహన్, రమేశ్ నాయక్, శ్రీను లస్కర్, బురో, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అడ్డగూడూరు ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి న్యూస్ ః: రాత్రి 11 గంటల సమయం లో మరోజు శ్రీనివాసాచారీఅంజయ్య వయస్సు 35 సంవత్సరాలు గ్రామం హాజింపేట ఘట్కేశారం నుండి అడ్డగూడూరు రావడానికి పాటిమట్ల ఎక్స్ రోడ్డు కాడ నుండి అడ్డగూడూరు రావడానికి పటిమట్ల లొ దిగి పటిమాట్ల నుండి నడుచుకుంటూ వస్తుండగా మార్గమధ్యలో దైద పురుషోత్తం రెడ్డి వెంచర్ దాటిన తర్వాత వెనుకనుండి వచ్చిన వాహనం అతివేగంగా డ్రైవింగ్ చేస్తూ యాక్సిడెంట్ చేయడం తో తల వెనుక భాగంలో బలమైన గాయం తగిలి భువనగిరి హాస్పిటల్ తరలించగా అక్కడ ట్రీట్మెంట్ పొందుతూ తుదిశ్వాస విడిచారు





# బిజెపి జలాల్ పూర్ అధ్యక్షునిగా పాలకూర్ల నవీన్ గౌడ్

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు జి. రాజు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి బైరు వెంకటేష్ గౌడ్ ఉపాధ్యక్షులు సురివి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా పాలకూర్ల నవీన్ గౌడ్ ఉపాధ్యక్షులు కేసారం శ్రీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా బైరు కృష్ణ గౌడ్ కొయ్యడ శివ శంకర్ గౌడ్ కార్యదర్శిగా కొయ్యడ సాగర్ గౌడ్ వరికుప్పల జంగయ్య యువమోర్చా అధ్యక్షులు బైరు శివ శంకర్ గౌడ్ కోశాధికారిగా బైరు శివ యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా కప్పల చంద్రకాంత్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కేసారం కృష్ణారెడ్డి కొయ్యడ స్వామి గౌడ్ బైరు సుదర్శన్ గౌడ్ కేసారం రవీందర్ రెడ్డి కాల కంటి నరేందర్ పాలకూర్ల రాజశేఖర్ బోదాసు రాజు పాలకూర్ల శివలింగం బైరు యశ్వంత్ పాలకూర్ల అభినయ్ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలంటూ...ఆర్ డి ఓ కు పిర్యాదు



మిర్యాలగూడ,ఏప్రిల్ 6, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామశివారులోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండ చూడాలంటూ ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి తరీ ఎల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ బాబు ల ఆధ్వర్యంలో గ్రామస్తులు శనివారం మిర్యాలగూడ ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు కుఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇబ్రహీంపేట గ్రామ శివారులో నాగార్జునసాగర్ ఎడమ కాల్వ నిర్మాణ సమయంలో ప్రభుత్వం సేకరించిన సర్వే నంబర్లు 16,17, 68, 72లో సుమారు 451ఎకరాలను కొంతమంది అగ్రవర్ణాలకు చెందిన వారు తమ ఆదినంలో పెట్టుకున్నారని ఆరోపించారు. డిసెంబర్ 11, 2023న జిల్లా కలెక్టర్ కు,ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు మార్చి 4, 2024న ఫిర్యాదు చేశామని అయినప్పటికీ చర్యలు శూన్యమని అన్నారు. అన్యాక్రాంతమవుతున్న ఎన్ఎస్పి భూములను సర్వే చేసి, అట్టి భూములను ప్రభుత్వం అయిన స్వాధీనం చేసుకోవాలని లేదా పేద ఎస్సి, ఎస్టీ, బిసిలకు పంపిణి చేయాలని వారు డిమాండ్ చేశారు. స్పందించిన ఆర్డీవో పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ రాంబాబు, కన్వీనర్ శ్రీను, కో కన్వీనర్ రాజశేఖర్,సైదులు,రవి,శేఖర్,కళ్యాణ్,వంశీ,మహేష్,శంకర్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# నూతన డిఎం హెచ్ ఓను సన్మానించిన గ్రామీణ వైద్యుల సంఘం

తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) :యాదాద్రి భువనగిరి జిల్లా నూతన డిఎం హెచ్ ఓ పాపారావు ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రవికుమార్, ఉపాధ్యక్షుడు కసిర బోయిన బాలయ్య, సీనియర్ గ్రామీణ వైద్యుడు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి అఖిలభారత పద్మశాలి నిత్యన్నదాన సత్రం ధర్మకర్తగా రాచకొండ స్వామి



రాజపేట ,ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి): యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం అఖిలభారత పద్మశాలి నిత్య అన్నదాన సత్రంము ధర్మకర్తగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ వైస్ చైర్మన్ శ్రీ రాచకొండ స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు యాదగిరిగుట్ట పట్టణంలోని నిత్య అన్నదాన సత్రంలో శనివారం ఆ సంఘం రాష్ట్ర నాయకులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రాచకొండ స్వామి మాట్లాడుతూ సత్రం తరపున పద్మశాలి కులస్తులకు అన్ని విధాల సహాయ సహకారాలను అందించేందుకు మరియు సత్రం అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు. తన మీద నమ్మకంతో నియమించిన సభ్యులకు కుల బాంధవులకు చేనేత శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన జాతీయ రాష్ట్ర జిల్లా మండల గ్రామ పద్మశాలి సంఘం నాయకులు కుల బాంధవులందరికీ మరియు గ్రామ ప్రముఖులకు ప్రజలకు పేరుపేరునా హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్‌టియు ధ్యేయం

మిర్యాలగూడ, ఏప్రిల్ 06, ( ప్రజా జ్యోతి ): ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పిఆర్టియు పనిచేస్తుందనిఅడవిదేవులపల్లి మండలశాఖ అధ్యక్షులు అంబటి శ్రీను అన్నారు. శనివారం స్థానికంగా జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పసుల కాశీయాదవ్ మాట్లాడుతూ పి ఆర్ టి యు సంఘం ఎల్లప్పుడు సభ్యుల సమస్యలు తీర్చడంలో ముందుంటుందనీ , సభ్యుల శ్రేయస్సే సంఘ ధ్యేయం అన్నారు.సభ్యులకు ఏ సమస్య వచ్చిన ముందుండి పరిష్కారం చేస్తామనీ, మండల పరిధిలో చేయదగిన ఐటీ , ఈ ఫిలింగ్ గానీ, ఈ ఎల్ ఎస్ ఎంటర్ చేయించడం వంటి పనులు ముందుండి చూసుకుంటామనీ, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ సంఘ అభివృద్ధికి అందరూసహాయ,సహకారాలు అందించాలనీ కోరారు.

ఈ సంధర్భంగా జిల్లా శాఖ అనుమతితో మొల్కచర్ల ఉపాధ్యాయులు గుర్రం గోపి ని జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య,మండల ప్రధాన కార్యదర్శి పి కపూర, సీనియర్ సభ్యులు సుంకరి శ్రీనివాస్, సోమలింగం,సురేష్, నర్సిరెడ్డి,రంగారెడ్డి, జె శ్రీనివాస్, ప్రధీప్,మధుసూధన్ రెడ్డి, లక్ష్మి ప్రసన్న, రమాదేవి, వీరేష్, కృష్ణయ్య, రామ్మూర్తి, వీరబాబు, రామకృష్ణ, వెంకట్ రెడ్డి, జె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 5 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



మిర్యాలగూడ, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు సీఐ సుధాకర్ తెలిపారు. వేములపల్లి, మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ళ గ్రామాలకు చెందిన కొందరు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు వాటిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు. ట్రాక్టర్ డ్రైవర్లను, ఓనర్లను తహసిల్దార్ హరిబాబు ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ తెలిపారు.

# దేశంలో తిరుగులేని శక్తి బిజెపి

**బిజెపి రాష్ట్ర నాయకుడు వీరారెడ్డి**



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి) : దేశంలో బిజెపి పార్టీ తిరిగి లేని శక్తిగా ఎదిగిందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరు వీరారెడ్డి అన్నారు. బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవం శనివారం సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వీరారెడ్డి మాట్లాడుతూ 1980లో బిజెపి పార్టీ ఆవిర్భవించింది అన్నారు. నాటి నుంచి నేటి వరకు అచంచల విశ్వాసంతో పార్టీని కార్యకర్తలు కాపాడుతూ వస్తున్నారని తెలిపారు. 1984లో రెండు ఎంపీ స్థానాలతో పార్లమెంటులోకి అడుగుపెట్టిన బిజెపి నేడు 33 సీట్ల స్థాయికి ఎదిగింది అన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మరో మారు న్న ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వెరకబడిందన్నారు. భువనగిరి పార్లమెంటు స్థానాన్ని బూర నర్సయ్య గౌడ్ గెలవబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల బిజెపి అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్, నాయకులు బచ్చనబోయిన దేవేందర్, భాస్కర్ నరసింహ, వంగరి రఘు, దాసోజు వెంకటాచారి, నందగిరి జగత్ కుమార్, సూర్య పల్లి శివాజీ, జక్కర్తి బిక్షపతి, బండమీది కిరణ్, ఏనుగు బుచ్చిరెడ్డి, ఆరుట్ల వెంకటేష్, గొల్లూరి యాదగిరి, చిలుకూరి శ్రీనివాస్, సూరపల్లి జవహర్, గూడూరు ఇంద్రసేనారెడ్డి, సర్వే సురేష్, చిలువేరి వెంకటేష్, గుండు రాజు, ఈదుల కిరణ్, సుర్వి లింగస్వామి, రాపర్తి ప్రదీప్, వీరమల్ల జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీల సంఘం గౌరవ అధ్యక్షుడికి ఘనసన్మానం




సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 06 (ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా తాపీ మేస్త్రీల సంఘం గౌరవ అధ్యక్షులుగా నియమించబడిన మున్నూరు కాపు ముద్దుబిడ్డ గుత్తి నగేష్ ని మున్నూరు కాపు సంఘం సూర్యాపేట జిల్లా మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి రమేష్,సూర్యాపేట టౌన్ అధ్యక్షులు దేగల రమేష్,జిల్లా యూత్ అధ్యక్షులు నల్లగుంట్ల సందీప్,సూర్యాపేట వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు,బాలెంల మాజీ సర్పంచ్ రామసాని రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు మాదం శెట్టి వీరన్న,కుల బంధువులు మాధం శెట్టి నాగేశ్వరరావు, సత్యనారాయణ,రాధాకృష్ణ,లాదినేని రమేష్,సురేష్,తోట శ్రవణ్,ఎలిమినేటి నవీన్,గట్టు అశోక్,గట్టు మహేందర్,కొండేటి సతీష్, మధు,రాగం,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం మండల అధ్యక్షునిగా వస్పరి సుధాకర్ ఎన్నిక

రాజాపేట ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి): కురుమలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో, సమాన వాటా దక్కాలని కురుమలను చైతన్య పరుస్తూ గత రెండు నెలలుగా మండల పరిధిలోని గ్రామాలన్ని తిరుగుతూ గ్రామ కమిటీలను పూర్తి చేసుకొని శనివారం రాజపేట మండల కేంద్రం లోని భజన మందిరంలో సమావేశమై మండల కురుమ సంఘం అధ్యక్షునిగా వస్పరి సుధాకర్ ను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా జూకంటి ప్రవీణ్ కుమార్, మీస బాల మల్లయ్య, చిన్నం బాలరాజ్, గౌరవాధ్యక్షులుగా పుప్పాల నరసయ్య, గౌర బక్కయ్య, పోసుకొండ రాములు, ఉపాధ్య క్షులుగా, గవ్వల సిద్ధేశ్వర్ ,రేగు సిద్ధులు, బల్ల శ్రీకాంత్,, ప్రధాన కార్యదర్శిగా బింగ్గి కరుణాకర్, సహాయ కార్యదర్శులుగా పోసిగొండ కిష్టయ్య, ఏమ్మ భాస్కర్, కార్యదర్శులుగా మైల మల్లేశం, జన్నె సిద్ధులు, కోశాధికారిగా బోడ పట్ల అశోక్, యువజన విభాగం అధ్యక్షులు కాకర్ల ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రావుల ఉపేందర్ లను ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కురుమ సంఘం అధ్యక్షులు, కుల పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## బొందుగులలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాజాపేట, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి ): భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం బొందుగుల గ్రామములో జెండా ఆవిష్కరన, పార్టీ సినీయర్ నాయకుల సన్మనం మరియు పలు కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు పుట్ట వీరయ్య, చాపురం శ్రీశైలం,బీజేవైఎం మండల్ ప్రధాన కార్యదర్శి వట్టెం శ్రీకాంత్, బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులు ముత్యం రాజు బీజేపీ గ్రామశాఖ నాయకులు రాజం నగేష్ ,అమరాజు సిద్దులు ,అమరాజు నర్సింహులు,తరిగొప్పుల భాస్కర్ ,బోడ రమేష్ ,రాజమైన కుమార్,బాల్ధ కనకయ్య బీజేవైఎం గ్రామశాఖ అధ్యక్షులు బాల్ధ శ్రీకాంత్ ,బీజేవైఎం గ్రామశాఖ నాయకులు కోనేటి శ్రవణ్,పొన్నబోయిన రాజు, గుండగోని అజిత్, కాలూరి వెంకటేష్ ,ముత్యం ప్రవీణ్ కిసాన్ మోర్చా మండల్ ఉపాధ్యక్షులు అమరాజు శ్రీనివాస్ పాల్గోన్నారు.

# జనజాతర బహిరంగ సభకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

నిడమానూరు,ఏప్రిల్06(ప్రజాజ్యోతి): నిడమనూరు మండలంలోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన జన జాతర బహిరంగసభకు నిడమనూరు మండల కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు జెడ్పిటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ యడవల్లి రంగశాయిరెడ్డి, యడవల్లి వల్లభ్ రెడ్డి, నిడమానూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, మేరెడ్డి వెంకట్ రాహుల్, వివేక్ రెడ్డి, పిసిసి డెలికేట్ మెంబర్ ముంగిశివమారయ్య, ఊట్కూరు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నర్సింగ్ విజయ్ కుమార్,కోండశ్రీనివాస్ రెడ్డి,సురుగురు శేఖర్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బత్తుల అశోక్,దేవిరెడ్డి నాగిరెడ్డి,ఎదుళ్ల సోమిరెడ్డి,మండలి గోవర్ధన్, సుంకర బోయిన వెంకన్న,వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు వార్డ్ మెంబర్లు, మరియు గ్రామ శాఖలు కాంగ్రెస్,యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు ,తదితరులు, తరలి వెళ్లారు.





## జన జాతర సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 06, (ప్రజాజ్యోతి) : తుక్కుగూడ కాంగ్రెస్ జన జాతర సభకు సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ప్రతి గ్రామము నుంచి బస్సులు, జీపులు ,ఆటోల ద్వారా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరారు. సర్వేలు గ్రామంలో పలువురు ఇతర పార్టీల కార్యకర్తలు గుత్త ప్రేమ్చందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ ఆధ్వర్యంలో జెండా ఊపి జన జాతర సభకు తరలి వెళ్లారు. అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా జెండాలు చేతబట్టి తరలి వెళ్లారు.





## కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు బట్టల పంపిణీ

**కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షుడు వంగవీటి నాగరాజు**

కోదాడ టౌన్ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలుసేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ ముఖ్య అతిథిగా హాజరై కోమరబండ బైపాస్ వద్ద శ్రీ భూదేవి సమేత గంగమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వెల్కమ్ బోర్డు ను ఆవిష్కరించారు. అలాగే కొమరబండ గ్రామంలో అంగన్వాడి స్కూల్లో పిల్లలకు స్టడీ టేబుల్స్, మరియు పేదలకు చీరలు బట్టల పంపిణీ కార్యక్రమం చేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గుడ్ విల్ విసిట్ లో భాగంగా నవరత్నాల సేవా కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ ని వాసవి క్లబ్ అధ్యక్షులు వంగవీటి నాగరాజు, వాసవి క్లబ్ విజయం అధ్యక్షులు గుండా ప్రవీణ్ కుమార్, సెక్రెటరీ చిత్తలూరి భాస్కరరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, వాసవి క్లబ్ ఐఈసి వంగవీటి వెంకట గురుమూర్తి, రీజియన్ చైర్మన్ చల్లా లక్ష్మీ నరసయ్య, జెడ్ సి ఇమ్మడి సతీష్ లు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. అదే విధంగా కోదాడ బైపాస్ వై జంక్షన్ వద్ద వెల్కమ్ బోర్డు, 25 కే సి జి ఎఫ్ లు, 10 కొత్త మెంబర్షిప్ లు, చేయించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు వంగవీటి నాగరాజు మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, భవిష్యత్తులో కూడా పెద్ద పెద్ద సేవా కార్యక్రమాలు చేపడతామనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐపిసి గరిణి శ్రీనివాసరావు, డిఐ లు జగిని ప్రసాద్, వంగవీటి లోకేశ్వరరావు, వాసవి క్లబ్ విజయం అధ్యక్షులు గుండా ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జన జాతర సభకు బయలుదేరుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకున బయలుదేరుతున్నా కాంగ్రెస్ కార్యకర్తలు**




పెద్దవూర ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి హైదరాబాద్ కు తుక్కుగూడ లో జరిగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిపెస్టో విడుదల జన జాతర సభకు బయలుదేరుతు బస్సును ప్రారంభించిన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,పెద్దవురా మండలం నాయనవని కుంట తండా, తెప్పలమడుగు గ్రామం, లింగంపల్లి, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు జై కాంగ్రెస్ జై జానారెడ్డి, జై రేవంత్ రెడ్డి, అనే నినాదంతో ప్రతి రెండు గ్రామాలకు ఒక బస్సును ఏర్పాటు చేశారు, నాయనవాణికుంట తండా నుండి, పాండు నాయక్ ఆధ్వర్యంలో తుక్కుగూడకు బయలుదేరారు అదేవిధంగా, తెప్పలమడుగు గ్రామ శాఖ అధ్యక్షుని ఆధ్వర్యంలో బయలుదేరారు ,ఇ, నాగయ్య, టీ, రాంబాబు, టీ, మల్లయ్య, పి, రాము,తదితరులు బయలుదేరారు.

## జన జాతర సభకు తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తిరుమలగిరి ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి): తుంగతుర్తి నియోజకవర్గ%శీ% తిరుమలగిరి మండల కేంద్రం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల షామిలి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో జరిగే జన జాతర సభకు భారీగా తరలి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, ఎన్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ కందుకూరి లక్ష్మయ్య ,వంగాల దానయ్య ,గిలకత్తుల రాము గౌడ్, వంశీ, లింగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

**ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి**



హుజూర్ నగర్ ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి): ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదనీ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శంభుని రాధాదుర్గ ఎస్ ఎ బయోసైన్స్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి బీరెల్లి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీరెల్లి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని రాధాధుర్గ గత 34 సంవత్సరములు ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దినారని, ఎన్నో పదవులను కూడా అలంకరించారని, విద్యార్థుల సేవయే లక్ష్యంగా పని చేసారని వివిధ పాఠశాలల అభివృద్ధి కి తోడ్పాటు అందించారని వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఆమని శాలువాళ్ళతో మొమెంటోలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ నలబోలు శ్రీనివాస రెడ్డి లతీఫ్ జయవాణి అత్తిలి వేంకటేశ్వర్లు బొల్లా వేంకటేశ్వర్లు మాజీ ఎంఈఓ దేవదానం అప్పయ్య లలిత రంగారావు రిటైర్డ్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, వివిధ సంఘ నాయకులు , బంధు మిత్రులు పాల్గొన్నారు.